# తల తక్కువా తమాషెక్కువా

కీ॥ శే॥ పూడిపెద్ది వెంకటరమణయ్య

★

శ్రద్ధం ముఖాన ప్రేలగట్టుకొనే ఉండేవాడు-కళ్లు విప్పిన కాలమంతాను. తానొక విలాస పురుషుడననీ అందగాడననీ వాని అభిప్రాయం.

విశేషించి వర్ణించవలసిన అందమేమీ లేదు గాని వాని ముఖంలో వికారంమాత్రం తక్కువ. ఒక మోస్తరు సౌమ్యంగానే ఉండేది ముఖం.

కామాక్షి చాలా గడుసుది. నీటిమీద బాటలు కడుతుంది. నీడ చూచి నిఖిలం గ్రహిస్తుంది. ప్రేలు చూపితే జబ్బదాకా మ్రింగేస్తుంది. ఆమె చురుకుదనానికి అగలేకపోయేవాడు సుదర్శనం. ఆమె నెలాగయినా క్రిందుచేద్దామనీ కించపాలు చేదామని ఆమె లక్ష్యంలేనట్టు నటించేవాడు. మాట్లాడితే దేశాంతరం వెళిపోతానంటూ ఉండే వాడు.

"తిరిగిరండి బుద్ధేనా తిన్నబడుతుందేమో చూదామ కది సయిగర్భంగా."

"కోపంవచ్చి అయినా కాశీ వెళితే కులం పవిత్రమౌతుంది" అనేది.

తీక్షణంగా ఆలోచించేడు. దీన్నెలా గెడిపించడం ఈ పెంకెతనం ఎలాగు కట్టించడం అని ఆలోచించేడు.

ఆవేళ ఇంటికి వచ్చేడు. కోటు విప్పి చిలక్కొయ్యను తగిలిస్తూ "కోటు జేబులుగానీ తడవేవు సుమా" అన్నాడు.

"నాకేలా ఊరంతా తిరిగివచ్చిన కోటు ధూళీ చెమటా పట్టేది. వండుకుంటున్నాను కూడాను. ఇంతకూ ఏమిటుంటుందా జేబులో?"

"ఔను. నువ్వన్నమాట నిజమే" అంటూ పెంకెతనంగా కనుబొగురవేసి నవ్వి జేబులు తడిమినట్టు నటించి ఒక కాగితంమడత క్రిందికి రాల్చేడు. చూడనట్టు నటించి గది యీవలకు కామాక్షి కంటిముందుకు వచ్చేశాడు.

కామాక్షి మెల్లగా ఆ కాగితం మెల్లగా అందుకొంది. ఇప్పుడే వస్తాను వంట వేగం చేసి-ఫ్లాస్కునిండా పాలు పోసి ఉంచు తెలిసిందా? మరి రాత్రి ఇంటికి రాను.

మంచిది!

వీధి తలుపు చేరవేసుకొని సుదర్శనం వెళిపోయాడు. ఆ కాగితం విప్పి ఏవో రెండుముక్కలు కూడబలికి చదివింది. వలపనీ, ఎడబాటనీ ఏవో ముక్కలు ఆడుది అంటూన్నట్టున్నాయి.

అయ్యో! నా బ్రతుకా! "అదే పతికమయితే అమ్మకో బ్రతకమా" అన్నాడట వెనుకటికి కొక ఖామా వేషగాడు. చాలు! అంటూ కాకితం చించేసి పారేసింది మండుతూన్న ప్రొయ్యిలో.

ఇంటికి వచ్చేడు సుదర్శనం. వడ్డించీ! వడ్డించీ! అంటూ.

కా: రండి తుడికట్టుకొని. పీటా విస్తరీ సిద్ధంగానే ఉన్నాయి.

సు: పాలు కాచేవా?

కా: అవిగో ఫ్లాస్కులో పోశాను.

సు: నేను మరి రాత్రి ఇంటికి రాను.

కా: మంచిది.

సు: వేరే ఒకరు కబురు పంపించేరు అక్కడకు వెళ్ళాలి. చాలా కాలమయింది వారిని చూచి.

కా: మంచిది.

సు: అన్నట్టు నీ బనారసు చీర ఎక్కడ ఉంది?

కా: నా కావిడి పెట్లోను.

సు: పట్టు రవికో?

కా: చీర మడతలోనే.

సు: కట్టుకానుల పేరూ?

కా: అది యినుపపెట్టిలో ఉంది.

సు: (కొంచెం జంకింది ఎందుకూ అని అడుగబోయి ఊరుకుంది) సరే. మజ్జిగ పోసుకోను అంటూ చెయ్యి కడుక్కొని దబదబా పెట్టెలు తీస్తున్నాడు.

గది గుమ్మంలో కామాక్షి నిలబడి వాని తొందరా ఆ చీరల ఎంపుకూ అదీ చూస్తూంది. ఒక బనారసు చీరా ఒక వాయిల్ చీరా—వానికి సరిపడే రవికలు రెండు తీసేడు. ఒక రవిక మడత విప్పి చేతికి తొడుక్కొని చూచేడు, సరిపోవచ్చు అన్నాడు.

కామాక్షి వినీ విననట్టు ఊరుకుంది. రెండు చీరలూ రెండు రవికెలూ కట్టుకోనుల పేరూ సూటుకేసులో పెట్టేడు.

కామాక్షి అలా చూస్తూ నిలబడ్డది. ఎందుకని అడగలేదు. సుదర్శనం ఆశ్చర్యపడిపోతున్నాడు. ఏం చెప్మా ఇన్ని తీసుకుంటూన్నా ఇది ఏమని అడుగనైనా అడుగలేదు!

అద్దాని కెదురుగా నిలబడి మీసకట్టు తడుముకుంటూ ముఖం చూచుకొని సుకుమారం నటిస్తున్నాడు. వెనుక నిలబడి కామాక్షి వాని ప్రతిబింబం నీడలో చూస్తూంది.

ఆరుగంటలయిందా అన్నాడు వెనుదిరిగి.

"ఇంకా చీకటిపడలేదు. కావలిస్తే దీపం వెలిగిస్తాను."

"కూలివాడికోసం చూస్తున్నాను. వాడు రాగానే వెళిపోతాను, మరి రాత్రి ఇంటికి రానుసుమా! వస్తే తెల్లవారుజామున వస్తాను. లేకపోతే ప్రొద్దున్నే."

కా: మంచిది.

సు: (క్రీగంట కామాక్షిని చూచేడు. ఆమె సంచలించలేదు) ఆ రెండు చీరలూ నేను కొన్నవేను.

కా: ఔను.

సు: రవికెలు కూడా?

కా: ఔను.

సు: కోనుల పేరు మా అమ్మదే నీకిచ్చేను.

కా: ఎవరు కాదన్నారు. దాకివ్వడం ఏమిటి నన్నే మీకిచ్చిన తరువాత.

సు: వాటిని నా యిష్టంవచ్చినట్టూ ఉపయోగించుకోవచ్చునన్నమాటేనా?

కా: కాకపోతే నా యిష్టమా? ఇంతకీ మీరు మాత్రం వాటికేం చేస్తారు?

సు: కోటు తొడుక్కొని కోటుజేబులు తడుముతూ "ఏదీ ఇందులో ఈ తరం కాగితం ఉండాలి.

కా: అదేదో పనికిమాలిన కాగితంలా కనబడితే చించి అవతల పారేశాను.

సు: అయ్యో! చదివావేమిటి కొంపదీసి.

కా: నాకేలా చదవడం?

సు: అయితే మరి నేను వెళుతున్నాను. కోవెల వీధికొసకు వెళ్ళాలి.

కా: ఔను మరి.

సు: ఔను మరి అంటున్నావు నీకేం తెలుసు నే నెక్కడికి వెళతానో.

కా: మీ ప్రయాణం-సూటుకేసు సర్దడం, జేబులో కాగితం ఇవన్నీ చూచి ఊహించుకున్నాను.


సు: ఆశ్చర్యంగా-ఎక్కడికి వెళతాననుకుంటున్నావు?

కా: (నవ్వుతూ) అక్కడకే!

సు. ఎక్కడకు? నే నెక్కడికి వెళుతున్నానో నీకేం తెలుసు? తెలుసునని కోస్తున్నావు! నిజు పాఠం నేర్పడానికే ఇంత ప్రయాణం అయ్యేను.

కా: నాకేం పాఠం నేర్పాలి. వేషం బడి పిల్లనా ఏమిటి? నాకే పాఠాలూ వద్దు. ముందు మీరు ఇంకో పాఠం చేసేరో లేదో చూచుకొండి తరువాత నలుగురూ నవ్వి లేవదీకొడతారు.

సు: నన్ను లేవదీకొడతారన్న భయం నాకు లేదు. నాకేం నేను మగరాజుని, స్వేచ్ఛ నా సొమ్ము. నీ కింత ఐలక్ష్యం ఎందుకొచ్చిందో నే



ఎందుకు నిన్నుగాని లోకాన్నిగాని లక్ష్యం చెయ్యాలి ?

కా : మీ రలా మగతనం నిలబెట్టుకోదలచుకో లేదుగా !

సు : నా కాలస్యమయిపోతూంది. కూలివాడి చేతికి పెట్టి ఇచ్చేయాలి.

కా : (ఊరుకుంది)

సు : అయితే నా యిష్టం వచ్చినట్టూ నేను వెళ్ళిపోవచ్చునన్నమాటే.

కా : చీకటిపడకుండా అయితేను—చీకటిపడే దాకా మీరిలా నానుస్తే అలా వెళ్ళలేరు.

సు : దానికేంగాని, తరువాత విచారిస్తే లాభం లేదుసుమా ! నా మనస్సు విరిగిపోయింది.

కా : మగవారుగా ఉండడానికా ?


సు : అంటే ?

కా : కాకపోతే కొండనంతా ఎందుకు త్రవ్వుతున్నారు ?

సు : నా కర్థం కాలేదు నీ మాట.

కా : నా కర్థమయింది మీ సంగతి.


లైసెన్సు
అవసరంలేదు !



అమెరికన్ మాడల్ రివాల్వరు

మీ ప్రాణ, ధన, మానాలను రక్షించుకొనుటకు ఆరుగుండ్లు గల ఆటోమాటిక్ రివాల్వింగు డిస్కుతో 16 ఔన్సుల బరువు, 9 అం॥ పొడుగుగల ఈ పిస్టలు గొప్ప శబ్దమును, నిప్పురవలనూ వెలువరించును. నేడే ఆర్డరివ్వండి.

నెం. 222 నెం. 333 నెం. 444
రు. 6/8. రు. 7/8. రు. 8/8.

అదనంగా 4 డజన్ల తోటాలు రు. 4/8. తోలుపటుకా పిస్టలు కేసుతో ఒక్కొక్కటి రు. 5. పిస్టలు ఆయిలు సీసా రు. 1.

విల్సన్ ట్రేడింగ్ కార్పొరేషన్,
పోస్టు బాక్సు 247, కాన్పూర్ (యు.పి.)


సు : ఏమర్థమయింది.

కా : ఈ రాత్రి మీ రాడుదానిగా కాలం గడుపుతారని.

సు : (బొమముడితో) అంటే ?

కా : అంటే మరేంలేదు. నాటకంలో ఆడు వేషం వేస్తారని.

సు : (రోషంగా) ఎవడు చెప్పాడు నీకు ?

కా : నేనే చెప్తున్నాను.

సు : ఎలాగు.

కా : ఎలాగా. వారం పదిరోజులాయి చూస్తున్నాను మీరు ఉండిఉండి ఏదో లోపల వికారపు యాసతో గొణుగుకోడం. ఆడుచూపులు చూడడం, ఆడునడకలు నడవడమూను. నన్ను మతాలా కాల్చిద్దామని ఈ ప్రయాణానికంతా పెడఅర్థం కల్పించబోయేరు. మీ రన్నట్టు వేశ్యావాటికకే ప్రయాణమయ్యేవాడింత అట్టహాసం చేస్తాడా ! ప్లాస్కుతో పాలుతీసికెళతాడా ? మళ్లీగ వేసుకోకుండా భోజనం ముగిస్తాడా. కొన్నాళ్లేనా దాని తత్వం కనిపెట్టకుండా ఇంటిదాని నగలూ, చీరలూ ఇచ్చేస్తానంటాడా ? పట్టి మాట. నానిదాని ముఖమెరుగరు మీరని స్పష్టమయిపోయింది కాదు. ఇంకా కలా ఆ రవిక చెయ్యికి తొడుక్కొని చూడడంతోటే నే ననుకున్నాను. మీ జేబులోంచి క్రిందపడ్డ కాగితంలో మీరు స్టేజిమీద ఒప్పచెప్పవలసిన ముక్కలులాగున్నాయి. అది నేను ప్రేమలేఖ అనుకుంటానని అనుకున్నారు. చీరలూ నగా పట్టుకొని ప్రయాణమయితే ఇవన్నీ తీసుకొనివెళ్ళి వేశ్యకిచ్చేస్తారని అనుకుంటాననుకున్నారు. మీరు నిజంగా అలా చేస్తే మీమీద ప్రేమ హెచ్చుతుందా ? తగ్గుతుందా ? ఇది పట్టి తెలివితక్కువ. మగవాడు భార్యను లొంగతియ్యడానికిదో ఉపాయంగా ఒకప్పుడు పన్నబోతాడు. ఇంతకీ నాలుగేళ్ళాయి చూస్తున్నాను. మిమ్మల్ని మీ గుణం నాకు తెలీదూ ? ఇప్పుడే కాదు. నిజంగా మీరు వేశ్య యింట్లో నాకు కనబడ్డా నేను తప్పుపట్టను.

సు : తెల్లబోయి నిలబడ్డాడు.

కా : వెళ్ళండి వేగం. ఇంకా ! తంతు అంతా ఉందికదూ. వడ్డాణంకూడా తీసికెళ్ళండి. ([illegible]లది తీసి వానిచేతి కందించును) కావలస్తే ఈ రెండు గాజులజతలుకూడాను.

సుదర్శనం చిన్నముఖం చేసుకున్నాడు.